అబద్ధపు ప్రచారాలు చేస్తున్న కార్పొరేట్ కళాశాలలు

- అరికట్టాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కార్పొరేట్ కళాశాలల అక్రమ ప్రచారాలను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్రకమిటీ డిమాండ్ చేసింది. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో గురువారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్రకార్యదర్శి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఈ నెల జూన్ 2వ తేది జెఇఇ అడ్వాన్స్ ఫలితాలు విడుదలైన తరువాత కార్పొరేట్ కళాశాలలు తప్పుడు ప్రచారాలు చేశాయని చెప్పారు. ఆలిండియా మూడో ర్యాంకు సాధించిన మజిద్ ముజహిద్ హుసేన్ మధ్యప్రదేశ్‌లోని మాక్రో విషన్ అకాడమిలో శిక్షణ పొందారని, కానీ చైతన్య, నారాయణ కళాశాలల్లో చదివినట్లు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. 6వ ర్యాంకు సాధించిన అక్షత్ కుమార్ అలీన్ అకాడమీలో చదివారని తెలిపారు. చైతన్య, నారాయణలలో చదవని వారిని తామే చదివించామని రెండు కళాశాలలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటమని విమర్శించారు. అడ్డగోలుగా అబద్ధపు ప్రచారాలు చేస్తూ విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని విమర్శించారు. కార్పొరేట్ కళాశాలల్లో 8వేల వరకు అడ్మిషన్లు తగ్గడంతో అబద్ధపు ప్రచారాల ద్వారా లబ్ధి పొందాలనే ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ కళాశాలలు ఆత్మహత్యలకు నిలయాలుగా తయారయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ఇలాంటి కళాశాలల్లో చేర్పించొద్దని విజ్ఞప్తి చేశారు. అబద్ధపు ప్రచారాలను ప్రభుత్వం అడ్డుకొని కళాశాలపై క్రిమినల్ కేసులు బనాయించాలని, లేదంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు కుమార్ స్వామి, మాధవ్, నాయకులు ప్రణీత, షణ్ముక్ తదితరులు పాల్గొన్నారు.

గాజాలో కాల్పులు విరమించండి

- ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తీర్మానం
- ఏకపక్షంగా ఆరోసారి వీటోచేసిన అమెరికా

భద్రత మండలి సమావేశం నిర్వహించిన దృశ్యం

న్యూయార్క్ : గాజాలో బేషరతుగా, శాశ్వతంగా తక్షణమే కాల్పుల విరమణ జరపాలని డిమాండ్ చేస్తూ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని అమెరికా బుధవారం ఏకపక్షంగా తోసిపుచ్చింది. ఇందుకు తన వీటో అధికారాన్ని ఏకంగా ఆరోసారి ఉపయోగించు కుంది. తద్వారా మానవతా సంక్షోభాన్ని పరిష్కరించాలన్న విజ్ఞప్తులను పెడచెవిన పెట్టింది. భద్రతా మండలిలోని పది తాత్కాలిక సభ్య దేశాలు ఈ తీర్మానాన్ని రూపొందించాయి. హమాస్ అదుపులో వున్న బందీలను వెంటనే విడుదల చేయాలని కూడా ఆ తీర్మానం డిమాండ్ చేసింది.

మానవతా సాయంపై విధించిన ఆంక్షలన్నింటినీ ఎత్తివేయాలని, గాజాలో అత్యవసర సేవలను అందించాలని తీర్మానం కోరింది. ఇజ్రాయిల్ నరమేధంపై నేరుగా, కఠినంగా విమర్శించకుండానే, పరుషమైన పదజాలం లేకుండా తీర్మానాన్ని రూపొందించినప్పటికీ అమెరికా వీటో చేసింది. పైగా కతార్, ఈజిప్ట్, అమెరికా నేతృత్వంలో జరుగుతున్న దౌత్య ప్రయత్నాలకు కూడా ఐరాస మద్దతిచ్చింది. అయినా అమెరికా ఆ తీర్మానాన్ని వ్యతిరేకించింది. హమాస్‌ను ఖండించడంలో విఫలమైన ఏ చర్యకూ అమెరికా మద్దతివ్వబోదని ఐరాసలో అమెరికా రాయబారి డొరొతి షా అన్నారు. హమాస్ ఆయుధాలను అప్పగించి, గాజా నుండి వైదొలగాలని డిమాండ్ చేశారు. గాజాలో యుద్ధం మొదలైనప్పటి నుండి చిన్నారులు, మహిళలుసహా సాధారణ ప్రజానీకంపై ఇజ్రాయిల్ పాల్పడుతున్న మారణహోమానికి అడ్డుకట్ట వేయాలని కోరుతూ రూపొందించిన తీర్మానాలన్నింటినీ అమెరికా వీటో చేస్తోంది. ఇజ్రాయిల్‌కు సాంప్రదాయ మిత్రదేశాలైన ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ వంటి దేశాలు కూడా అంతర్జాతీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుని తమ వైఖరిని మార్చుకుని కాల్పుల విరమణకు డిమాండ్ చేస్తున్నాయి. బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా, గాజా ఆహార పంపిణీ కేంద్రాలపై ఇజ్రాయిల్ దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. హింసను అంతమొందించాలని, గాజాలో ప్రజల ఇబ్బందులను నివారించాలని అంతర్జాతీయంగా వస్తున్న విజ్ఞప్తులను తోసిరాజని అమెరికా, ఇజ్రాయిల్‌కు నిరంతరంగా మద్దతును, దౌత్యపరమైన తోడ్పాటును అందిస్తూనే వస్తోంది. ఈ తరుణంగా పాలస్తీనియన్లకు బాసటగా నిలిచి, వారికి సంఘీభావం ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా వుందని మానవ హక్కుల కార్యకర్తలు పేర్కొంటున్నారు.

పుతిన్, ట్రంప్ ఫోన్ కాల్!

మాస్కో : అమెరికా, రష్యా అధ్యక్షులు ట్రంప్, పుతిన్‌లు బుధవారం ఫోన్‌కాల్‌లో మాట్లాడుకున్నారని క్రెమ్లిన్ సహాయకుడు తెలిపారు. ఉక్రెయిన్ అంశంపై చర్చించిన ఇరువురు నేతలు ఇటీవల భారత్, పాక్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల గురించి కూడా మాట్లాడుకున్నట్లు క్రెమ్లిన్ సహాయకుడు, విదేశాంగ విధానాలపై పుతిన్ సలహాదారు కూడా అయిన యూరి ఉష్‌కొవ్ మీడియాకు తెలిపారు. పశ్చిమాసియాలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై కూడా వారు సవివరంగా చర్చించారని రష్యా వార్తా సంస్థ టాస్ తెలిపింది. ఉష్‌కొవ్ ఆ వివరాలను వెల్లడించలేదు. రష్యన్ వైమానిక స్థావరాలపై ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ దాడులపై పుతిన్‌తో చర్చించినట్లు ట్రంప్ ట్రూత్ సోషల్‌లో బుధవారం పోస్టు పెట్టారు. దాదాపు గంటకు పైగా సాగిన ఈ సంభాషణ బాగా జరిగిందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరుపక్షాల మధ్య ఇటీవల జరిగిన ఇతర దాడులపై కూడా ప్రస్తావన వచ్చిందన్నారు. ఇటీవల తమ వైమానిక స్థావరాలపై ఉక్రెయిన్ జరిపిన దాడులకు కచ్చితంగా తగు రీతిలో స్పందిస్తామని పుతిన్ స్పష్టం చేసినట్లు ట్రంప్ తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న ప్రత్యక్ష చర్చలను దెబ్బతీయడానికి కీవ్ ప్రయత్నించిందని పుతిన్, ట్రంప్‌కు తెలియచేశారని ఉష్‌కొవ్ తెలిపారు. ఆ చర్చలకు ముందు రోజే రష్యా స్థావరాలపై దాడి జరిగింది.

పబ్లిక్ ప్రకటన

(దివాలా మరియు దివాలాబోర్డ్ ఆఫ్ ఇండియా కోడ్, 2016 సెక్షన్ 102 కింద)
శ్రీ.నూకల సుబ్బలక్ష్మి యొక్క రుణదాతల దృష్టికి

సిపి (ఐబి) నం./58/95/హెచ్‌డిబి/2023లో వైడ్ ఆర్డరు తేది 03.06.2025 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దాఖలు చేసిన దరఖాస్తులో మెసెర్స్. వంశీ తేజ మోడ్రన్ రైస్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు వ్యక్తిగత హామీదారులు శ్రీ. నూకల సుబ్బలక్ష్మి వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభించాలని గౌరవప్రదమైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ ఆదేశించినట్లు నోటీసు ఇవ్వబడింది.

	సంబంధిత వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారుని పేరు	శ్రీ.నూకల సుబ్బలక్ష్మి, భర్త. లేట్ రామ తులసీరావు
2.	వ్యక్తిగత హామీదారుని శాశ్వత నివాస చిరునామా	డో.నం. 1-4-1/2, లజపతు రాయ పేట, క్షత్రియ కళ్యాణ మండపం, ఎదురుగ, పాలకొల్లు, పశ్చిమ గోదావరి-534260.
3.	ఐబిసి, 2016 కింద వ్యక్తిగత హామీదారునికి సంబంధించిన దివాలా ప్రక్రియ ప్రారంభ తేది	03.06.2025
4.	దివాలా పరిష్కార ప్రక్రియ ముగింపు అంచనా తేది	30.11.2025 (దివాలా ప్రారంభించిన తేది నుండి 180 రోజులు)
5.	నియమించబడిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	చిల్లాలె రాజేష్ IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226
6.	ఐబిబిఐతో నమోదు చేయబడిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ మెయిల్	బి-725, వెస్టన్ ప్లాజా, ఓ.యు.కాలనీ, హెచ్.ఎస్. దుర్గా, హైదరాబాద్-500008, తెలంగాణ. chillalerajesh@yahoo.co.in
7.	క్లెయిమ్ సమర్పణ మరియు కరస్పాండెన్స్ కోసం ఉపయోగించాల్సిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ చిరునామా మరియు ఇ మెయిల్	బి-725, వెస్టన్ ప్లాజా, ఓ.యు.కాలనీ, హెచ్.ఎస్. దుర్గా, హైదరాబాద్-500008, తెలంగాణ. Vamseeteja.pirp@gmail.com
8.	క్లెయిమ్‌ల సమర్పణకు చివరి తేది	27.06.2025

దివాలా మరియు దివాలా బోర్డు ఆఫ్ ఇండియా (కార్పొరేట్ రుణగ్రహీతలకు వ్యక్తిగత హామీదారుల కోసం దివాలా పరిష్కార (ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 7(1) క్రింద శ్రీ.నూకల సుబ్బలక్ష్మి రుణదాతలు తమ క్లయిమ్‌లను రుజువుతో 27 జూన్, 2025న లేదా అంతకు ముందు ఫారమ్ బి లో సమర్పించాలని కోరుతున్నారు. ఫారం బి కాపిని https://www.ibbi.gov.in/home/downloads నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
రుణదాతలు వ్యక్తిగతంగా లేదా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా కొరియర్, స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ లెటర్ ద్వారా రుజువుతో క్లెయిమ్‌లను సమర్పించవచ్చు. క్లెయిమ్ యొక్క తప్పుడు లేదా తప్పుదారి పట్టించే రుజువులను సమర్పిస్తే జరిమానాలు విధించబడతాయి.

తేది : 06.06.2025
ప్రదేశం : హైదరాబాద్

సం/-
రాజేష్ చిల్లాలె
రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226

పబ్లిక్ ప్రకటన

(దివాలా మరియు దివాలాబోర్డ్ ఆఫ్ ఇండియా కోడ్, 2016 సెక్షన్ 102 కింద)
శ్రీ.నూకల వెంకట సత్యనారాయణ యొక్క రుణదాతల దృష్టికి

సిపి (ఐబి) నం./56/95/హెచ్‌డిబి/2023లో వైడ్ ఆర్డరు తేది 03.06.2025 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దాఖలు చేసిన దరఖాస్తులో మెసెర్స్. వంశీ తేజ మోడ్రన్ రైస్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు వ్యక్తిగత హామీదారులు శ్రీ. నూకల వెంకట సత్యనారాయణ వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభించాలని గౌరవప్రదమైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ ఆదేశించినట్లు నోటీసు ఇవ్వబడింది.

	సంబంధిత వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారుని పేరు	శ్రీ.నూకల వెంకట సత్యనారాయణ, తండ్రి. లేట్ రామ తులసీరావు
2.	వ్యక్తిగత హామీదారుని శాశ్వత నివాస చిరునామా	డో.నం. 1-4-1/2, లజపతు రాయ పేట, క్షత్రియ కళ్యాణ మండపం, ఎదురుగ, పాలకొల్లు, పశ్చిమ గోదావరి-534260.
3.	ఐబిసి, 2016 కింద వ్యక్తిగత హామీదారునికి సంబంధించిన దివాలా ప్రక్రియ ప్రారంభ తేది	03.06.2025
4.	దివాలా పరిష్కార ప్రక్రియ ముగింపు అంచనా తేది	30.11.2025 (దివాలా ప్రారంభించిన తేది నుండి 180 రోజులు)
5.	నియమించబడిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	చిల్లాలె రాజేష్ IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226
6.	ఐబిబిఐతో నమోదు చేయబడిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ మెయిల్	బి-725, వెస్టన్ ప్లాజా, ఓ.యు.కాలనీ, హెచ్.ఎస్. దుర్గా, హైదరాబాద్-500008, తెలంగాణ. chillalerajesh@yahoo.co.in
7.	క్లెయిమ్ సమర్పణ మరియు కరస్పాండెన్స్ కోసం ఉపయోగించాల్సిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ చిరునామా మరియు ఇ మెయిల్	బి-725, వెస్టన్ ప్లాజా, ఓ.యు.కాలనీ, హెచ్.ఎస్. దుర్గా, హైదరాబాద్-500008, తెలంగాణ. Vamseeteja.pirp@gmail.com
8.	క్లెయిమ్‌ల సమర్పణకు చివరి తేది	27.06.2025

దివాలా మరియు దివాలా బోర్డు ఆఫ్ ఇండియా (కార్పొరేట్ రుణగ్రహీతలకు వ్యక్తిగత హామీదారుల కోసం దివాలా పరిష్కార (ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 7(1) క్రింద శ్రీ.నూకల వెంకట సత్యనారాయణ రుణదాతలు తమ క్లయిమ్‌లను రుజువుతో 27 జూన్, 2025న లేదా అంతకు ముందు ఫారమ్ బి లో సమర్పించాలని కోరుతున్నారు. ఫారం బి కాపిని https://www.ibbi.gov.in/home/downloads నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
రుణదాతలు వ్యక్తిగతంగా లేదా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా కొరియర్, స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ లెటర్ ద్వారా రుజువుతో క్లెయిమ్‌లను సమర్పించవచ్చు. క్లెయిమ్ యొక్క తప్పుడు లేదా తప్పుదారి పట్టించే రుజువులను సమర్పిస్తే జరిమానాలు విధించబడతాయి.

తేది : 06.06.2025
ప్రదేశం : హైదరాబాద్

సం/-
రాజేష్ చిల్లాలె
రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226

పబ్లిక్ ప్రకటన

(దివాలా మరియు దివాలాబోర్డ్ ఆఫ్ ఇండియా కోడ్, 2016 సెక్షన్ 102 కింద)
శ్రీ.నూకల ఉదయ దుర్గా యొక్క రుణదాతల దృష్టికి

సిపి (ఐబి) నం./57/95/హెచ్‌డిబి/2023లో వైడ్ ఆర్డరు తేది 03.06.2025 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దాఖలు చేసిన దరఖాస్తులో మెసెర్స్. వంశీ తేజ మోడ్రన్ రైస్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు వ్యక్తిగత హామీదారులు శ్రీ. నూకల ఉదయ దుర్గా వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభించాలని గౌరవప్రదమైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ ఆదేశించినట్లు నోటీసు ఇవ్వబడింది.

	సంబంధిత వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారుని పేరు	శ్రీ.నూకల ఉదయ దుర్గా, భర్త. నూకల వెంకట సత్యనారాయణ
2.	వ్యక్తిగత హామీదారుని శాశ్వత నివాస చిరునామా	డో.నం. 1-4-1/2, లజపతు రాయ పేట, క్షత్రియ కళ్యాణ మండపం, ఎదురుగ, పాలకొల్లు, పశ్చిమ గోదావరి-534260.
3.	ఐబిసి, 2016 కింద వ్యక్తిగత హామీదారునికి సంబంధించిన దివాలా ప్రక్రియ ప్రారంభ తేది	03.06.2025
4.	దివాలా పరిష్కార ప్రక్రియ ముగింపు అంచనా తేది	30.11.2025 (దివాలా ప్రారంభించిన తేది నుండి 180 రోజులు)
5.	నియమించబడిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	చిల్లాలె రాజేష్ IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226
6.	ఐబిబిఐతో నమోదు చేయబడిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ మెయిల్	బి-725, వెస్టన్ ప్లాజా, ఓ.యు.కాలనీ, హెచ్.ఎస్. దుర్గా, హైదరాబాద్-500008, తెలంగాణ. chillalerajesh@yahoo.co.in
7.	క్లెయిమ్ సమర్పణ మరియు కరస్పాండెన్స్ కోసం ఉపయోగించాల్సిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ చిరునామా మరియు ఇ మెయిల్	బి-725, వెస్టన్ ప్లాజా, ఓ.యు.కాలనీ, హెచ్.ఎస్. దుర్గా, హైదరాబాద్-500008, తెలంగాణ. Vamseeteja.pirp@gmail.com
8.	క్లెయిమ్‌ల సమర్పణకు చివరి తేది	27.06.2025

దివాలా మరియు దివాలా బోర్డు ఆఫ్ ఇండియా (కార్పొరేట్ రుణగ్రహీతలకు వ్యక్తిగత హామీదారుల కోసం దివాలా పరిష్కార (ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 7(1) క్రింద శ్రీ.నూకల ఉదయ దుర్గా రుణదాతలు తమ క్లయిమ్‌లను రుజువుతో 27 జూన్, 2025న లేదా అంతకు ముందు ఫారమ్ బి లో సమర్పించాలని కోరుతున్నారు. ఫారం బి కాపిని https://www.ibbi.gov.in/home/downloads నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
రుణదాతలు వ్యక్తిగతంగా లేదా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా కొరియర్, స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ లెటర్ ద్వారా రుజువుతో క్లెయిమ్‌లను సమర్పించవచ్చు. క్లెయిమ్ యొక్క తప్పుడు లేదా తప్పుదారి పట్టించే రుజువులను సమర్పిస్తే జరిమానాలు విధించబడతాయి.

తేది : 06.06.2025
ప్రదేశం : హైదరాబాద్

సం/-
రాజేష్ చిల్లాలె
రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226

రాష్ట్రపతి, గవర్నర్లు రాజ్యాంగానికి అతీతులు కాదు

ఐలు జాతీయ అధ్యక్షులు బికాస్ రంజన్ భట్టాచార్య

సదస్సులో మాట్లాడుతున్న బికాస్ రంజన్ భట్టాచార్య, చిత్రంలో కెఎస్ లక్ష్మణరావు తదితరులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రపతి, గవర్నర్లు రాజ్యాంగానికి అతీతులు కాదని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జాతీయ అధ్యక్షుడు, ఎంపి బికాస్ రంజన్ భట్టాచార్య అన్నారు. ఐలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'గవర్నర్ల తీరుపై సుప్రీం కోర్టు తీర్పు - రాష్ట్రపతి రిఫరెన్స్ ఆర్టికల్ 143(1), సమాఖ్య వ్యవస్థపై దాడి' అనే అంశంపై విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో గురువారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన బిల్లుల విషయంలో గవర్నర్ల కాలయాపనపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా ఉండేందుకు భారత రాష్ట్రపతి 14 ప్రశ్నలను లేవనెత్తారని పేర్కొన్నారు. రాష్ట్రపతి లేవనెత్తిన ప్రశ్నలన్నిటికీ సుప్రీంకోర్టు తన తీర్పులోనే జవాబు చెప్పిందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి, గవర్నర్లు ఆయా ప్రభుత్వాలు చేసే చట్టాలను వీలైనంత త్వరగా ఆమోదించాలన్నారు. రాజ్యాగం స్వాతంత్రోద్యమం నుంచి పుట్టిన రాజకీయ, సామాజిక, న్యాయ బద్ధ గ్రంథమని తెలిపారు. అలాంటి గ్రంధాన్ని నేటి బిజెపి ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధపడటం లేదని పేర్కొన్నారు. ప్రస్తుత తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అందరూ సంసిద్ధం కావాలని కోరారు. విజయవాడ లా కళాశాల డీన్ సిహెచ్.బెనర్జీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం, ఉప రాష్ట్రపతి సుప్రీం కోర్టును జ్యూడీషియల్ టెర్రరిస్ట్‌గా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఐలు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ ఏజెంట్లుగా వ్యవహరిస్తూ రాష్ట్రాల పరిపాలనతో అంతరాయాలు కలిగిస్తున్నారని చెప్పారు. సదస్సులో ప్రసంగించిన వక్తలు అందరూ సుప్రీం కోర్టు బిల్లుల ఆమోదంలో గవర్నర్లకు విధించిన కాలపరిమితి సరైందేననే అభిప్రాయం వ్యక్తం చేశారు. సదస్సుకు ఐలు ప్రధాన కార్యదర్శి నల్లూరి మాధవరావు అధ్యక్షత వహించగా, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు, సిద్ధార్థ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ పి.దివాకర్ బాబు, ఐలు రాష్ట్ర అధ్యక్షులు కె.విజయకుమార్ తదితరుల పాల్గొన్నారు.

విపత్తులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి

- సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నైరుతి రుతుపవన కాలంలో సంభవించే తుఫానులు, వరదల వంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖలు తగిన కార్యాచరణతో సర్వ సన్నద్ధంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. సచివాలయం నుంచి రుతుపవనాల ఆగమనం సందర్భంగా వివిధ శాఖల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్‌ను ఆయన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ.. నైరుతి రుతుపవన కాలం ఇప్పటికే మొదలైనందున రాబోయే రోజుల్లో అధిక వర్షాలు, తుఫానుల కారణంగా ఎదురయ్యే విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు శాఖల వారీగా ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో సర్వసన్నద్ధమై ఉండాలని స్పష్టం చేశారు. అధిక వర్షాలకు నదులు, వాగులు, వంకలు పొంగి వరదలు సంభవించే పరిస్థితులు తలెత్తే అవకాశాలను ముందుగానే అంచనా వేయాలని, ఇందుకు సంబంధించి వాసర్ ల్యాబ్స్‌తో సమన్వయం చేసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ, తదితర శాఖల అధికారులను ఆదేశించారు.

JM FINANCIAL

జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ గుర్తింపు నంబరు: U6719MH2007PLC74287
రిజిస్టర్డు ఆఫీసు: 7వ అంతస్తు, సినెర్జీ, అప్పాసాహెబ్ మరాథె మార్గ్, ప్రభాదేవి, ముంబయి-400025,
వెబ్‌సైట్: www.jmfinancialarc.com
సంప్రదించాల్సిన వ్యక్తి: 1. రమణారావు-9849271633. 2. రోహన్ సావంత్-9833143013. 3. సింధుజా పిళ్లై-022-6224 1676.

ఇ-వేలం అమ్మకం ప్రకటన- ప్రత్యామ్నాయ అమ్మకం

పిరమల్ క్యాపటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో దీవాన్ హౌసింగ్ & ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్) జెఎంఎఫ్ఎఆర్‌సి-అరణ్య-ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యం మేరకు వ్యవహరిస్తూ, జెఎంఎఫ్ఎఆర్‌సి (జెఎం)(ఇందు అసైనీగా పేర్కొనబడును) అసైన్‌మెంట్ అగ్రిమెంట్ పేరున తేది: మార్చి 29, 2023 ("ది అసైన్‌మెంట్ అగ్రిమెంట్" ఆధారంగా ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ('సార్ఫసీ యాక్ట్') యొక్క సెక్షన్ 5(1)(బి) క్రింద దానిపై హక్కులు, టైటిల్ మరియు దానిపై ఆసక్తితోపాటు దానికి దిగువ చూపిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రియేటెడ్‌తోపాటు రుణంను (దిగువ పేర్కొన్న రుణాలుతోసహా) పొందుటలో అసైన్‌చేశారు. ఇది గమనించాల్సింది ఏమనగా, అసైన్‌మెంట్/ సర్వీస్ అగ్రిమెంట్ ఆధారంగా అన్ని ఆపరేషనల్& ప్రొసీజర్స్ ప్రక్రియలన్నింటి సదుపాయంకు సర్వీస్ ప్రొవైడర్/ కలెక్షన్ ఏజెంట్‌గా వ్యవహించుటకు పిసిహెచ్ఎఫ్ఎల్ అధికారాలు కల్పిస్తున్నారు మరియు నియమించబడినారు.
సార్ఫసీ యాక్ట్, 2002 క్రింద సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే రుణగ్రహీతలు నుండి బకాయి మొత్తాలను రికవరీచేయుటు కొరకు ఇందు దిగువ పేర్కొనబడిన సెక్యూర్డ్ అసెట్ స్వాధీనం అనుసరించి, భౌతిక స్వాధీనంలో ఉన్న ఇందు దిగువ వివరించినట్లుగా స్థిరాస్తి కొనుగోలు కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన ఆఫర్లను కోరబడుచున్నవి. వివరాలు ఏవైతే దిగువ ఇవ్వబడినవి:

రుణం కోడ్/(బ్రాంచి)/ రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు	డిమాండ్ నోటీసు తేదీ& మొత్తాలు	ఆస్తి చిరునామా- ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్/ఇఎండి (ఆర్‌పి యొక్క 10%)	బకాయి మొత్తాలు (30.05.2025)
లోన్‌కోడ్ నం. **01600006756,** విశాఖపట్నం (బ్రాంచి), లక్ష్మణ్ శ్రీ హరి రాజు మంథెన (రుణగ్రహీత), విజయలక్ష్మి మంథెన (సహ-రుణగ్రహీత-1).	తేది: **30.01.2023, రూ.25,51,820/-** (రూ. ఇరువై ఐదు లక్షల యాభై ఒక వేల ఎనిమిది వందల ఇరువై మాత్రమే)	తాళ్లవలస గ్రామం& పంచాయతి, భీమునిపట్నం మండలం, విశాఖపట్నం, ఆం.ప్ర వద్దగల సర్వే నం.77/3 లో "వైటిఆర్ రెసిడెన్సీ" యొక్క స్టిల్ట్ ఫ్లోర్‌లో 80చ.అ.ల కార్ పార్కింగ్ మరియు (ఉమ్మడి ఏరియాతో కలిపి) 1147చ.అ.ల ప్లింత్ ఏరియాతో మొదటి అంతస్తులోని ఫ్లాట్ నం.105తో దానిపై ఫ్లాట్‌తోపాటు 5131.36చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 38.99చ.గ.ల విస్తీర్ణంతో విదదీయలేని& సూచించజాలని ల్యాండ్ భాగం కలిగియున్న ఆస్తి యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: ఉత్తరం: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం.106, తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: కారిడార్.	రూ. **19,26,000/-** (రూ.పందొమ్మిది లక్షల ఇరువై ఆరు వేలు మాత్రమే)	రూ. **1,92,600/-** (రూ. ఒక లక్ష తొంభై రెండు వేల ఆరు వందలు మాత్రమే)	రూ. **40,72,105/-** (రూ. నలభై లక్షల డెబ్బై రెండు వేల నూటా ఐదు మాత్రమే)

ఇ-వేలం తేది: 26.06.2025, ఉ॥ 11.00గం.ల నుండి మ॥ 1.00గం.లు (5 నిమిషాల చొ॥న అపరిమిత పొడిగింపుతో, బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది: 25.06.2025న సా॥ 4.00గం.లకు ముందు.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనలు కొరకు, దయచేసి .https://www.jmfinancealarc.com లేదా https://www.jmfinancealarc.com/Home/Assestsforsale, https://www.bankauction.in లో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.
రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు సార్ఫసీ యాక్ట్ క్రింద 15 రోజుల చట్టబద్ధ అమ్మకపు ప్రకటన
పై పేర్కొన్న రుణగ్రహీత/ హామీదారుకు ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతో పూర్తిగా సెక్షన్ 13(2)లోని నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలంచెందిన ఏదైతే, ఆస్తి వేలం/అమ్మకం జరుపబడుతుంది మరియు ఏవేని మిగతా బకాయిలను రుణగ్రహీత/ హామీదారు నుండి వడ్డీ& ఖర్చులతో రికవరీచేయబడుతుంది.
తేది: 06.06.2025, ప్రదేశం: విశాఖపట్నం, ఏ.పి. సం/- (అధీకృత అధికారి), (అరణ్య-ట్రస్ట్)

JM FINANCIAL

జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ గుర్తింపు నంబరు: U6719MH2007PLC74287
రిజిస్టర్డు ఆఫీసు: 7వ అంతస్తు, సినెర్జీ, అప్పాసాహెబ్ మరాథె మార్గ్, ప్రభాదేవి, ముంబయి-400025,
వెబ్‌సైట్: www.jmfinancialarc.com
సంప్రదించాల్సిన వ్యక్తి: 1. రమణారావు-9849271633. 2. రోహన్ సావంత్-9833143013. 3. సింధుజా పిళ్లై-022-6224 1676.

ఇ-వేలం అమ్మకం ప్రకటన- ప్రత్యామ్నాయ అమ్మకం

పిరమల్ క్యాపటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో దీవాన్ హౌసింగ్ & ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్) జెఎంఎఫ్ఎఆర్‌సి-అరణ్య-ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యం మేరకు వ్యవహరిస్తూ, జెఎంఎఫ్ఎఆర్‌సి (జెఎం)(ఇందు అసైనీగా పేర్కొనబడును) అసైన్‌మెంట్ అగ్రిమెంట్ పేరున తేది: మార్చి 29, 2023 ("ది అసైన్‌మెంట్ అగ్రిమెంట్" ఆధారంగా ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ('సార్ఫసీ యాక్ట్') యొక్క సెక్షన్ 5(1)(బి) క్రింద దానిపై హక్కులు, టైటిల్ మరియు దానిపై ఆసక్తితోపాటు దానికి దిగువ చూపిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రియేటెడ్‌తోపాటు రుణంను (దిగువ పేర్కొన్న రుణాలుతోసహా) పొందుటలో అసైన్‌చేశారు. ఇది గమనించాల్సింది ఏమనగా, అసైన్‌మెంట్/ సర్వీస్ అగ్రిమెంట్ ఆధారంగా అన్ని ఆపరేషనల్& ప్రొసీజర్స్ ప్రక్రియలన్నింటి సదుపాయంకు సర్వీస్ ప్రొవైడర్/ కలెక్షన్ ఏజెంట్‌గా వ్యవహించుటకు పిసిహెచ్ఎఫ్ఎల్ అధికారాలు కల్పిస్తున్నారు మరియు నియమించబడినారు.
సార్ఫసీ యాక్ట్, 2002 క్రింద సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే రుణగ్రహీతలు నుండి బకాయి మొత్తాలను రికవరీచేయుటు కొరకు ఇందు దిగువ పేర్కొనబడిన సెక్యూర్డ్ అసెట్ స్వాధీనం అనుసరించి, భౌతిక స్వాధీనంలో ఉన్న ఇందు దిగువ వివరించినట్లుగా స్థిరాస్తి కొనుగోలు కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన ఆఫర్లను కోరబడుచున్నవి. వివరాలు ఏవైతే దిగువ ఇవ్వబడినవి:

రుణం కోడ్/(బ్రాంచి)/ రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు	డిమాండ్ నోటీసు తేదీ& మొత్తాలు	ఆస్తి చిరునామా- ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్/ఇఎండి (ఆర్‌పి యొక్క 10%)	బకాయి మొత్తాలు (30.05.2025)
లోన్‌కోడ్ నం. **01600006977,** విశాఖపట్నం (బ్రాంచి), **అనిల్ కుమార్ మల్ల** (రుణగ్రహీత), **అరుణ మల్లా** (సహ-రుణగ్రహీత-1).	తేది: **30.01.2023, రూ.49,45,489/-** (రూ. నలభై తొమ్మిది లక్షల నలభై ఐదు వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది మాత్రమే)	సర్వే నం.77/3లోకి వచ్చు విశాఖపట్నం జిల్లా, ఆనందపురం ఎస్.ఆర్.ఓ పరిధుల్లో భీమునిపట్నం మండలం, తాళ్లవలస గ్రామం & పంచాయతి వద్దగల వైటిఆర్ రెసిడెన్సీ యొక్క స్టిల్ట్ ఫ్లోర్‌లో 80చ.అ.ల కార్ పార్కింగ్ మరియు 1068+ 1068 = 2136చ.అ.ల (ఉమ్మడి ఏరియాతో కలిపి) ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ లో ఫ్లాట్ నం.లు జి23 మరియు మొదటి అంతస్తులో 123తో దానిపై స్లాబ్ లెవల్ ఫ్లాట్స్‌తోపాటు పూర్తి విస్తీర్ణం 5131.36చ.గ.లు (4289.82చ.మీ.)లకుగాను 36.31 + 36.31 చ.గ.లు = 72.62చ.గ.ల విస్తీర్ణం మొత్తం సైటు. సరిహద్దులు: (1) తూర్పు: కాకర బంగారికు చెందిన మెట్ట భూమి, (2) దక్షిణం: రోడ్డు, (3) పడమర: రాళ్ల దిబ్బ, (4) ఉత్తరం: కాకర వేమల్లయ్య చేత ఇతరులకు విక్రయించబడిన మెట్ట భూమి, **ఫ్లాట్ నం. జి23 సరిహద్దులు:** (1) తూర్పు: కారిడార్, (2) దక్షిణం: ఒపెన్ టు స్కై & లిఫ్టు, (3) పడమర: ఒపెన్ టు స్కై, (4) ఉత్తరం: ఫ్లాట్ నం.జి24, **ఫ్లాట్ నం.జి23 సరిహద్దులు:** (1) తూర్పు: కారిడార్, (2) దక్షిణం: ఒపెన్ టు స్కై & లిఫ్టు, (3) పడమర: ఒపెన్ టు స్కై, (4) ఉత్తరం: ఫ్లాట్ నం.124.	రూ. **35,38,080/-** (రూ.ముప్పై ఐదు లక్షల ముప్పై ఎనిమిది వేల ఎనభై మాత్రమే)	రూ. **3,53,808/-** (రూ. మూడు లక్షల యాభై మూడు వేల ఎనిమిది వందల ఎనిమిది మాత్రమే)	రూ. **78,70,235/-** (రూ. డెబ్బై ఎనిమిది లక్షల డెబ్బై వేల రెండు వందల ముప్పై ఐదు మాత్రమే)

ఇ-వేలం తేది: 15.07.2025, ఉ॥ 11.00గం.ల నుండి మ॥ 1.00గం.లు (5 నిమిషాల చొ॥న అపరిమిత పొడిగింపుతో, బిడ్ దాఖలు చేయుటకు చివరి తేది: 14.07.2025న సా॥ 4.00గం.లకు ముందు.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనలు కొరకు, దయచేసి .https://www.jmfinancealarc.com లేదా https://www.jmfinancealarc.com/Home/Assestsforsale, https://www.bankauction.in లో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.
రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు సార్ఫసీ యాక్ట్ క్రింద 30 రోజుల చట్టబద్ధ అమ్మకపు ప్రకటన
పై పేర్కొన్న రుణగ్రహీత/ హామీదారుకు ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతో పూర్తిగా సెక్షన్ 13(2)లోని నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలంచెందిన ఏదైతే, ఆస్తి వేలం/అమ్మకం జరుపబడుతుంది మరియు ఏవేని మిగతా బకాయిలను రుణగ్రహీత/ హామీదారు నుండి వడ్డీ& ఖర్చులతో రికవరీచేయబడుతుంది.
తేది: 06.06.2025, ప్రదేశం: విశాఖపట్నం, ఏ.పి. సం/- (అధీకృత అధికారి), (అరణ్య-ట్రస్ట్)

భారత్‌తో చర్చలు జరిపేందుకు అవకాశం కల్పించాలి

- ట్రంప్‌ను కోరిన పాక్ నేతలు

ఇస్లామాబాద్ : భారత్, పాక్‌ల మధ్య ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతలను నివారించడంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పోషించిన పాత్రను పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) చీఫ్ బిల్వాల్ భుట్టో జర్దారి ప్రశంసించారు. బుధవారం జరిగిన వేర్వేరు కార్యక్రమాల్లో వారు ట్రంప్‌ను ప్రశంసించారు. భారత్‌తో సమగ్రంగా చర్చలు జరిపేందుకు అవకాశం కల్పించేలా చూడాల్సిందిగా వారు ట్రంప్‌ను కోరారు. అమెరికాతో ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుకోవడంపై కూడా వారు మాట్లాడారు. పాకిస్తాన్‌తో ఘర్షణలను నివారించేలా చూడడంలో తాను కీలకంగా వ్యవహరించానని ట్రంప్ పదేపదే చెప్పుకుంటుండగా, భారత్ ఆ వాదనలను నిర్ద్వంద్వంగా ఖండిస్తూ వస్తోంది. తమ రెండు దేశాలు ద్వైపాక్షికంగానే ఈ విషయాన్ని పరిష్కరించుకున్నాయి, తప్ప ట్రంప్ ప్రమేయం లేదని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ నేతలు ట్రంప్ జోక్యాన్ని ప్రశంసిస్తూ వ్యాఖ్యలు చేయడం విశేషం. ఇస్లామాబాద్‌లోని అమెరికన్ ఎంబసీలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని షరీఫ్ ఈ వ్యాఖ్యలుచేయగా, పిపిపి చీఫ్ బిల్వాల్ భుట్టో జర్దారి వాషింగ్టన్‌లో అమెరికాలోని పాక్ జర్నలిస్టులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ శాంతి కాముకుడని షరీఫ్ వ్యాఖ్యానించారు.

కనీస ఏర్పాట్లు లేకుండా ఎలా నిర్వహిస్తారు?

(మొదటి పేజీ తరువాయి)

ఘటనపై చేపట్టిన చర్యలను, ప్రభుత్వానికి సంబంధించిన వివరాలను కోర్టుకు అడ్వకేట్ జనరల్ వివరించారు. భద్రతాపరంగా అన్ని పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. దాదాపు రెండున్నర లక్షలకు పైగా వచ్చిన జనాలను నియంత్రించడంలో విఫలమయ్యామని ప్రభుత్వం అంగీకరించింది. తొక్కి సలాట ఘటనపై విచారణకు ఆదేశించామని, 15 రోజుల్లోగా కోర్టుకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈ దర్యాప్తును సిఐడికి అప్పగించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. దర్యాప్తు కూలంకషంగా, స్వతంత్రంగా జరిగేందుకు వీలుగా సిఐడిలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేస్తామని తెలిపింది. బెంగళూరు పోలీసు కమిషనర్, ఇతర కీలకమైన అధికారులను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఆర్‌సిబి, క్రికెట్ అసోసియేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

మోడీ మెప్పు కోసమే

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి సత్యకుమార్ ప్రకటించడం దారుణమని శ్రీనివాస రావు అన్నారు. వైద్య కళాశాలలను ప్రైవేట్ కు అప్ప గించడమంటే, పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్య విద్యను దూరం చేయడమేనని చెప్పారు. ఇప్పటికే ఆయా మెడికల్ కాలేజీల కోసం భారీగా భూము లు సేకరించారని, కోట్ల రూపాయ లు ఖర్చు చేశారని, ఇప్పుడు ఆ భూములు, సౌకర్యాలు ప్రైవేట్ సొత్తు అవుతాయని విమర్శిం చారు. మెడికల్ సీట్లను కోట్లకు అమ్ముకుంటారని, దీనివల్ల పేద వర్గాలకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ప్రైవే టీకరణ విధానాలు ఆపేసి, 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని అన్నారు. తద్వారా వైద్య విద్యను, వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయాలన్నారు.

ఆపరేషన్ కగార్ ఆపండి

అలాగే ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. తద్వారా ఆంధ్రప్రదేశ్-ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్-ఛత్తీస్ గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణం నెలకుంటుందని, గిరిజన ప్రాంతాల్లో భయోత్పాతం పోతుందని తెలిపారు.